మెహిదీపట్నం, జనవరి 25 : తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేనేత కళాకారులను కాపాడాలని కోరారు.

విద్యార్థులకు చేయూత

పేద విద్యార్థులకు ఎంఐఎం సాయం అందజేస్తుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గురువారం ఎంఐఎం పార్టీ తరపున 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్లను అందించారు. నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

14వ సర్కిల్ ఈఈగా వెంకట నారాయణ

అబిడ్స్, జనవరి 25 : జీహెచ్‌ఎంసీ పద్మాల్లవ సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం ఈఈగా కె.వెంకటనారాయణ నియమితులయ్యారు. సర్కిల్ డీఈగా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణకు పదోన్నతి కల్పించి అదే సర్కిల్ ఈఈగా నియమిస్తూ జీహెచ్‌ఎంసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఇక్కడ ఈఈగా విధులు నిర్వహిస్తున్న ప్రకాశంను ఫలక్‌నుమా సర్కిల్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా డీఈ, ఏఈలు వెంకటనారాయణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 25 : అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. గురువారం అంబర్‌పేట డివిజన్ బాపునగర్‌లో రూ.7లక్షల50 వేల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం బస్తీలో పలు శాఖల అధికారులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకుడు లవంగ ఆంజనేయులుతోపాటు బస్తీవాసులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం – ఎమ్మెల్యే కాలేరు

కాచిగూడ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి శ్రీనివాస్ కాపార్తి పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గురువారం శ్రీనివాస్ కాపార్తి ప్రథమ వర్ధంతిని సిల్వర్ పాయింట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాచిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమంలో ముందుకు సాగిన వ్యక్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ధాత్రిక్ నాగేందర్‌బాబ్జీ, కె.సదానంద్, గులాబ్ బబ్లూసింగ్, అంటోని, రాజేశ్, శేషు, మహేశ్‌కుమార్, బాబు, రాజు, మదన్, బాబుల్‌రెడ్డి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొని శ్రీనివాస్‌కు ఘనంగా నివాళులర్పించారు.

బాపునగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కేటీఆర్‌ను కలిసిన నాయకులు

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. గోషామహల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ తన పుట్టిన రోజును పురస్కరించుకుని మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలుపడంతోపాటు ఆశీర్వాదం తీసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. – **అబిడ్స్, జనవరి 25**

భవన యజమానులపై చర్యలు తీసుకోవాలి

కవాడిగూడ, జనవరి 25: భోలక్‌పూర్ డివిజన్ న్యూబాకారంలో 1-3-183/40/46/9 స్థలంలో జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం చేపట్టిన యజమానులపై చర్యలు తీసుకోవాలని భోలక్‌పూర్ డివిజన్ కార్పొరేటర్ గౌసోద్దీన్ తహా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గురువారం భోలక్‌పూర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భవన నిర్మాణానికి జీ-ప్లస్-2 అనుమతులు తీసుకొని జీ-ప్లస్-4 నిర్మించారని తెలిపారు. అంతే కాకుండా సెట్ బ్యాక్ లేకుండా పుట్‌పాత్‌ను ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ అధికారులు నోటీసులు అందజేసినా యజమాని పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని అక్రమంగా నిర్మించిన భవనంపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు.

పుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ,జనవరి 25: అనారోగ్యంతో పుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాలు.. గుర్తుతెలియని వ్యక్తి(45)కాచిగూడ రైల్వేస్టేషన్ వెనుక రిజర్వేషన్ పుట్‌పాత్‌పై అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. వివరాలకు 8712660543 నంబర్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

27 పతకాలు సాధించిన విద్యార్థులతో జైళ్లశాఖ ప్రిన్సిపాల్ రత్నం, అశోక్ ఆనంద్‌కుమార్,గోపాల్‌రెడ్డి, కరాటే విద్యార్థులు

ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవాలి

● జైళ్ల శాఖ ప్రిన్సిపాల్ రత్నం

కాచిగూడ, జనవరి 25 : ఆత్మరక్షణ కోసం విద్యార్థులు కరాటేను నేర్చుకోవాలని జైళ్లశాఖ ప్రిన్సిపాల్ జి.రత్నం పిలుపునిచ్చారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన కరాటే కిలాడి సిరీస్-1లో బర్కత్‌పుర జీవీఆర్ కరాటే అకాడమీకి చెందిన కరాటే విద్యార్థులు పాల్గొని రెండు బంగారు, 13 రజత, 12 కాంస్యం పతకాలు సాధించారని, మొత్తం 27 పతకాలను గురువారం సాధించారు. అదే విధంగా మహిళా కరాటే విభాగంలో గ్రాండ్ చాంపియన్‌షిప్‌ను అమృతరెడ్డి కైవసం చేసుకున్నది. అనంతరం రత్నం మాట్లాడుతూ.. చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది అశోక్ ఆనంద్‌కుమార్, జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, కరీం, దీప్తి, గోపాలకృష్ణ, సవిత, పృథ్వీ, సురేందర్, విజయ్‌కుమార్, కాశీశ్వర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ చందన

కవాడిగూడ, జనవరి 25 : బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లినప్పుడే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని సెంట్రల్ జోన్ మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ చందన అన్నారు. గురువారం అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా దోమలగూడలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాఠశాలలో విద్యార్థులకు పౌచ్, పెన్ పెన్సిళ్లను పంపిణీ చేశారు. వివిధ కళా ప్రదర్శనల ద్వారా విద్యార్థులు వీధి నాటకాలు నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన బాలికలకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ డాక్టర్ వరలక్ష్మి, ఎస్ఐ చందన బహుమతులు అందజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, డాక్టర్ ప్రమోదిని, అనంతలక్ష్మి, పరమేశ్వర్, 'అప్సా' ప్రతినిధి బొట్టు రమేశ్, శ్రావణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

విద్యార్థి దశలోనే చిన్నారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం అందిస్తే దేశ ఉజ్వల భవిష్యత్‌కు తోడ్పాటు అందించిన వారవుతారని చార్మినార్ ఏసీపీ రుద్రభాస్కర్ తెలిపారు. హుస్సేనిఆలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫోరేబుల్ పాఠశాలల్లో గురువారం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రత్యేక నైపుణ్యంతో రూపొందించిన పలు ప్రాజెక్ట్‌లను చూసి విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాన్ని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – **చార్మినార్, జనవరి 25**

గొప్ప విద్యావేత్త డాక్టర్ ఎన్‌టీ వేదాచలం

సుల్తాన్‌బజార్, జనవరి 25 : హనుమాన్ టేక్డీలోని ప్రగతి మహా విద్యాలయ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ఎన్‌టీ వేదాచలం విద్యార్థుల ఆదరాభిమానాలను చూరగొన్నారని కళాశాల పూర్వ విద్యార్థులు, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్, ప్రకాశ్ కుమార్ గుప్తా, రాష్ట్ర బీజేపీ నాయకులు సుధీర్‌కుమార్, డాక్టర్ ఎం విజయనిర్మల, మణీశ్ కొనియాడారు. ప్రొఫెసర్ ఎన్‌టీ వేదాచలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన శ్రద్ధాంజలి సభను ఫిబ్రవరి 4న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శ్రద్ధాంజలి సభకు పూర్వవిద్యార్థులంతా హాజరుకావాలని కోరారు.

బీఎల్ఓలకు సన్మానం

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లకుంట డివిజన్ విద్యానగర్ టీఆర్టీ క్వార్టర్స్ మైదానంలో కొత్త ఓటర్లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు డీసీ మారుతీ దివాకర్, యూసీడీ పీఓ రజిత, ఈఈ పేర్‌రాజు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వీర స్వామి బహుమతులను అందజేశారు. ఈ పోటీలు బిల్ కలెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి. అదేవిధంగా ఆరుగురు బెస్ట్ బీఎల్ఓలను సన్మానించారు.

– **అంబర్‌పేట, జనవరి 25**

కోదండరామ్‌కు అభినందనలు

తెలంగాణ విద్యావంతుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు గవర్నర్ కోటాలో ఎంఎల్‌సీగా ఎన్నికయ్యేందుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, ఏఐఎస్ జీఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు మారం జగదీశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఆ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, సభ్యులు పర్వతాలు, తెలంగాణ నాగ్లవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, సభ్యులు లక్ష్మణ్‌లతో కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

● ప్రొఫెసర్ కోదండరామ్ ఎంఎల్‌సీగా ఎన్నికైన సందర్భంగా గురువారం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ, సభ్యులు బి.శంకర్‌తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

– **(సుల్తాన్‌బజార్, జనవరి 25)**

నగర ప్రజల మ్యానిఫెస్టో విడుదల

చిక్కడపల్లి, జనవరి 25 : జాతీయ నగర పోరాటాల ఐక్య వేదిక(ఎన్ఏపీఎం)ఆధ్వర్యంలో రూపొందించిన నగర ప్రజల మ్యానిఫెస్టోను మానవ హక్కుల వేదిక జాతీయ సమన్వయకర్త జీవన్ కుమార్ విడుదల చేశారు. గురువారం ఎన్ఏపీఎం ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌కుమార్ మాట్లాడుతూ.. గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అనంత్, ఎన్ఏపీఎం జాతీయ నాయకురాలు మీర సంఘ మిత్ర, గృహ కార్మిక సంఘం నాయకులు మంజుల, హైమ, శంకర్, కల్పన, ఇందిర పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో నాణ్యమైన వైద్య సేవలందించాలి

కాచిగూడ, జనవరి 25: పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ కోరారు. కాచిగూడలోని మౌలానా ఆజాద్‌నగర్‌లోని ఉన్న బస్తీ దవాఖానను గురువారం కార్పొరేటర్ సందర్శించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కన్నె రమేశ్‌యాదవ్, డాక్టర్ కౌశిక్, కిర్తీ, సుభాశ్‌పటేల్, భీంరాజ్, రవియాదవ్ పాల్గొన్నారు.

– తెలంగాణలో త్వరలో రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూషణ్‌భాస్కర్, ప్రశాంత్‌నిమ్‌కర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

కవాడిగూడ, జనవరి 25: రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ముల సంపత్ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ధర్నాచౌక్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు అడ్డంకిగా ఉన్న భారత రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌ను సవరణ చేసి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకుసాల సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముల శ్రీనివాస్ మాదిగ, సిద్దిపేట, హైదరాబాద్ జిల్లాల నాయకులు బాలరాజు, నాగరాజు, సైదులు, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

కుల జనగణనకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

చిక్కడపల్లి, జనవరి 25 : రాష్ట్రంలో బీసీ కులాల జనగణన జరుపుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన హామీ ప్రకారం బీసీ కులాల జనగణనతోపాటు మొత్తం కుల జనగణన జరపాలని బీఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. బీఎల్ఎఫ్ రాష్ట్ర 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో సభను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సాదు మాల్యాద్రి, ఎంసీపీఐ(యూ)పొలిట్ బ్యూరో సభ్యుడు ఉపేందర్ రెడ్డి, దండి వెంకట్, పర్వతాలు, నూనె వెంకటేశ్ స్వామి పాల్గొన్నారు.

ప్రైవేట్ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం (టీపీజేఎంఏ) ప్రభుత్వాన్ని కోరింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం సమావేశం జరిగింది.

సురేంద్ర లూనియా మృతి పట్ల దత్తాత్రేయ సంతాపం

అబిడ్స్, జనవరి 25 : జైనరత్న సురేంద్ర లూనియా మృతిచెందడంతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించారు. సురేంద్ర లూనియా ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కష్ట సమయంలో ఆయన కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, సురేంద్రలూనియా తనకు ఎంతో ఆప్త మిత్రుడని పేర్కొన్నారు.

వ్యాసరచన పోటీలు

కవాడిగూడ, జనవరి 25 :గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పో కమలాకర్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత్ లైన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. లైన్స్‌క్లబ్ ప్రతినిధులు సందీప్, జ్యోతి, శోభ, రాజు, స్వరూపరాణి పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

కాచిగూడ, జనవరి 25 : గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ చిమ్మానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని యువకుడు(30)బుధవారం అర్ధరాత్రి బుద్వేల్-శివరాంపల్లి రైల్వేస్టేషన్ మధ్య స్పెషల్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

'క్రిస్టియన్లను మోసం చేస్తున్న ప్రభుత్వాలు'

రవీంద్రభారతి, జనవరి 25 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత క్రైస్తవులను మోసం చేస్తుందని, దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ల నుంచి తొలగించడం దారుణమని దళిత్ క్రిస్టియన్ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డా. గాలి వినోద్‌కుమార్ విమర్శించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. ఒక్క మైనార్టీ కమిషన్ చైర్మన్ తప్ప తెలంగాణ ప్రభుత్వంలోని వేలాది నామినేటెడ్ పోస్టుల్లో ఒక్క పోస్టు క్రైస్తవులకు దక్కలేదన్నారు. సతీశ్‌కుమార్ మాదిగ, బి.రవి, పీటర్ పాల్గొన్నారు.

వేగం కాదు.. ప్రాణం ముఖ్యం

● ఆర్టీవో సదానందం

సౌత్‌జోన్ ఆర్టీవో కార్యాలయంలో మొక్కలు నాటుతున్న అధికారులు

చాంద్రాయణగుట్ట/మెహిదీపట్నం/చార్మినార్, జనవరి 25 : రోడ్డుపై వాహనం నడిపేటప్పుడు వేగం ముఖ్యం కాదని, ప్రాణం ముఖ్యమనే విషయం గుర్తుంచుకోవాలని సౌత్‌జోన్ ఆర్టీవో సదానందం అన్నారు. గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పాతబస్తీ సౌత్‌జోన్ రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్ష నిర్వహించారు. అనంతరం అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్టీవో సదానందం మాట్లాడుతూ.. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం వచ్చే వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మోటార్ వాహికిల్ ఇన్‌స్పెక్టర్ టి.వి.రావు, సోల్‌మన్‌రాజ్, అమర్‌నాథ్, సురేశ్, చంద్రశేఖర్, హరిప్రసాద్, గోవింద్‌రాజ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా కృషి

ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రయాణికులు, పాదచారులు, ఆటోలు, ఆర్టీసీ బస్సుల వారు భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ గౌడ్ అన్నారు. గురువారం రోడ్డు భద్రతా ఉత్సవాల్లో భాగంగా మెహిదీపట్నంలో ట్రాఫిక్ పోలీసులు పాదచారులకు, ఆర్టీసీ సిబ్బంది, ఆటో వాలాలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు నర్సింగ్‌రావు, షకీల్ అహ్మద్, సీహెచ్ సామయ్య పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు..

నిబంధనలు ఉల్లంఘిస్తూ రాకపోకలు సాగిస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. మీర్‌చౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గురువారం మీర్‌చౌక్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో సాలార్‌జంగ్ మ్యూజియం వద్ద ప్రైవేట్ బస్సులను తనిఖీ చేశారు. నగరంలోని రద్దీ రోడ్లపై ప్రైవేట్ బస్సులు నడుపుతూ ఇతర వాహనాలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు బస్సుల అనుమతులను పరిశీలించారు.

ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

కాచిగూడ, జనవరి 25: లోయర్ ట్యాంక్ బండ్‌లోని సాయి బాబా ఆలయంలో గురువారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేదిక్ డాక్టర్ డి. బాలకిషన్ రోగులను పరీక్షించారు. ఈసందర్భంగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మందలపు గాంధీ, ఆర్గనైజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

అబిడ్స్/ సుల్తాన్‌బజార్/ రవీంద్రభారతి/ముషీరాబాద్/చిక్కడపల్లి/అంబర్‌పేట, జనవరి 25 : ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జీహెచ్‌ఎంసీ పద్మాల్లవ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలయ్య తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్కిల్ కార్యాలయంలో ఐదుగురు సీనియర్ సిటిజన్‌లను సన్మానించారు. అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. శైలజ, ఎఎంఓహెచ్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సయ్యద్ సయీదుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

● రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్‌ను ఫిబ్రవరి 8వ తేదీన విడుదల చేయనున్నట్లు జీహెచ్‌ఎంసీ-14 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలయ్య పేర్కొన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.

● సుల్తాన్‌బజార్ :మాసబ్‌ట్యాంక్‌లోని కళాశాల ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జే లక్ష్మణ్ నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. నవనీత, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

● విజయనగర్‌కాలనీలోని మల్లేపల్లి ఐటీఐ ఆవరణలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపాల్ పుష్పాల జ్యోతిరాణి విద్యార్థులతో ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.

● ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశాభివృద్ధికి ఓటే కీలకమని 26 బీసీ కులాల చైర్మన్ ఆళ్ల రామకృష్ణ, హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సావిత్రీబాయిపూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురి సామాజికవేత్తలకు జ్ఞాపికలు, సత్కారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎస్.సోమేశ్వరరావు, లక్ష్మణ్, ఉప్పు సత్యనారాయణ, అన్న పూర్ణ పాల్గొన్నారు.

● విద్యానగర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో 'నేషనల్ ఓటర్స్ డే'ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడారు.

● బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్స్, కార్పొరేటర్స్ యూనియన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈవీఎం హటావో భారత రాజ్యాంగం బచావో పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు.

● జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కర